క్లుప్తంగా

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



కైకలూరు: నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)ను ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఆచవరంలో శుక్రవారం పర్యటించారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలన్నారు.

పోలీసుల కవాతు



మండవల్లి: జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసులు, కైకలూరు రూరల్ సీఐ కృష్ణకుమార్, మండవల్లి ఎస్ఐ రామచంద్రరావు, సిబ్బంది, సీఐఎస్ఎఫ్‌తో కలిసి సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించారు. భైరవపట్నం, పెరికెగూడెం, ఉనికిలి గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు.

కులదూషణపై విచారణ



ముదినేపల్లి రూరల్: ఒక వ్యక్తిని కులం పేరుతో దూషించారనే ఫిర్యాదుపై ఏలూరు డీఎస్పీ శ్రీనివాసులు శుక్రవారం విచారణ చేపట్టారు. మండలంలోని వైవాకకు చెందిన పెయ్యల పోలు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన కూరపాటి వెంకటేశ్వరరావు మరికొంతమంది వ్యక్తులు కులం పేరుతో దూషించారంటూ స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై డీఎస్పీ శ్రీనివాసులు గ్రామంలో రెవెన్యూ సిబ్బందితో కలిసి విచారణ జరిపారు.

నిమ్మకూరులో నారా భువనేశ్వరి

నిమ్మకూరు(పామర్రు): కృష్ణా జిల్లాలో నిజం గెలవాలి యాత్రను ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె గుడివాడ నుంచి మచిలీపట్నం వెళ్తూ మార్గ మధ్యంలో తన తండ్రి నందమూరి తారక రామారావు స్వగ్రామమైన నిమ్మకూరు వద్ద శుక్రవారం గ్రామస్తులు ఆమెకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు విని బాధతో మరణించిన వారి కుటుంబాలను ఓదార్చి పరామర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. తన తండ్రి జన్మించిన గ్రామానికి రావటం తనకు సంతోషంగా ఉన్నందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్‌రాజా, మాజీ ఎంపీపీ గొట్టిపాటి లక్ష్మీదాసు పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్రస్వామి కల్యాణం

బొబ్బర్లంక(మోపిదేవి): మండలంలోని బొబ్బర్లంక గ్రామంలో శ్రీ దుర్గా సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో వేంచేసియున్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు ఆలయ ప్రాంగణంలో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వార్ల కల్యాణం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరిగింది. సాయంత్రం నాలుగు గంటలకు స్వామివార్ల గ్రామోత్సవం జరిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పెనమలూరు: కానూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయలు అవ్వడంతో పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. కంకిపాడు మండలం పునాదిపాడుకు చెందిన ఎస్.వీరవెంకటశ్రీనివాసరావు తన బైక్‌పై విజయవాడకు వెళ్లాడు. విజయవాడలో పని ముగించుకుని తిరిగి బైక్‌పై వస్తూ కానూరు పంటకాలువ రోడ్డు జంక్షన్ వద్దకు రాగా వెనుక నుంచి వచ్చిన లారీ అతడిని ఢీ కొట్టింది. ఈ ఘటనలో అతని కాలుకు తీవ్ర గాయమవ్వడంతో స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. బాధితుడు ఇచ్చినే ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇఫ్తార్ విందు

మచిలీపట్నంటౌన్: రంజాన్ సందర్భంగా ఉపవాసం అనంతరం ముస్లిలు నిర్వహించే ఇఫ్తార్ విందులో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) శుక్రవారం పాల్గొన్నారు. స్థానిక జలాల్‌పేటలోని హుస్సేన్ అలీషా మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లింలతో పాటు ఇఫ్తార్ స్వీకరించారు. వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ షేక్ సలార్‌దాదా, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా, వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం నాయకులు షేక్ మొహమ్మద్‌సాహెబ్, అన్వర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

మళ్లీ గెలిచేది వైఎస్సార్ సీపీనే

ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అటు రాష్ట్రంలోనూ, గుడివాడ లోనూ వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడటం ఖాయమని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరారవు(నాని) అన్నారు. శుక్రవారం స్థానిక 6, 7 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అధిక సంఖ్యలో అభిమానులు తరలిరాగా ఆయన గడప గడపకు అభివాదం చేసుకుంటూ ప్రచారం వేగవంతం చేశారు. మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఆయనకు మంగళ హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమకు విజయం చేకూరుస్తాయన్నారు. గతంలో తమకు ఓటు వేయని వారు కొందరు సైతం ముందుకు వచ్చి జగనన్నకు ఓటు వేస్తామనడం జగన్ మోహన్‌రెడ్డిపై ప్రజలు ఉంచుకున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ప్రతి గడపలోనూ వైఎస్సార్ సీపీ అభిమానులు పలకరిస్తూ మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. ప్రజల్లో అభిమానాన్ని నిలబెట్టుకోవడంలో వారి మద్దతు సేకరించడంలో జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు ఎంతగానో తోడ్పడుతున్నాయన్నారు. అందుకే రాష్ట్రంలో కచ్చితంగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం





ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని, తదితరులు, (ఇన్‌సెట్లో) హారతి ఇస్తున్న చిన్నారులు

ఏర్పడుతుందని కొడాలి నానీ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు చింతల భాస్కరరావు, జోగా సూర్య ప్రకాశరావు, వీరిశెట్టి నరసింహరావు, సర్దార్‌బేగ్, తోట శివాజీ, చుండూరి శేఖర్, అడపా వండు, కె. ఆంజనేయ ప్రసాదు, షేక్ బాజీ, కృష్ణమోహన్, పర్వతనేని ఆనంద్, రావులకొల్లు మల్లేశ్వరరావు, జ్యోతుల శ్రీను, చందరాల హరిరాంబాబు, అడబాల అప్పారావు పాల్గొన్నారు.

దేశానికే రోల్ మోడల్‌గా సీఎం జగన్

ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: సంక్షేమ పథకాలు అమలులో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించేందుకు రాజకీయ పార్టీలన్నీ జత కట్టినా ప్రజలందరి చల్లని దీవెనలతో మళ్లీ వైఎస్సార్ సీపీనే విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కలిదిండి పరిధిలోని 4వ రోజు 4, 5, 6వ వార్డులలో గుడ్ మార్నింగ్ కలిదిండి కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించిన నాయకుడిగా సీఎం జగన్ దేశచరిత్రలో ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి మేలు చేసిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు యథావిధిగా కొనసాగాలన్నా, సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు పని చేయాలన్నా మళ్లీ జగనన్నకే పట్టం కట్టాలన్నారు. జగనన్న చేసిన మంచిని ప్రజలకు వివరించి ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశరరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, సర్పంచ్ మసీముక్కు మారుతి ప్రసన్న, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, ఎంపీటీసీ షఫాయితుల్లా, నీలి సుమన్, పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, మాజీ ఏఎంసి చైర్మన్లు నీలపాల వెంకటేశ్వరరావు, అయినాల బ్రహ్మాజీ పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

నేడు పామర్రులో 'మన ఇంటికి మన కైలే'

పామర్రు: ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 7 గంటల నుంచి పామర్రు టౌన్‌లో 'మన ఇంటికి మన కైలే' కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

టిడ్కో గృహాల రుణం మాఫీ చేయండి

గుడివాడ టౌన్: ప్రభుత్వం పేదలకు ఇచ్చిన టిడ్కో గృహాలపై ఉన్న రుణాలను మాఫీ చెయ్యాలని లబ్ధిదారులు ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)ను శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రజల అభ్యర్థనను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్పించి రుణమాఫీ అయ్యేలా హామీ ఇప్పించాలని వారు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కొడాలి నానీ మాట్లాడుతూ 7,900 మంది లబ్దిదారులకు ఒక్కొక్క మనిషికి రూ. 7 లక్షల నుంచి రూ.9 లక్షలు బ్యాంకు బకాయిలు చెల్లించాల్సి వస్తుందని మొత్తం రూ. 650 కోట్లకు పైబడి ప్రభుత్వంపై భారం పడుతుందన్నారు. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునే వరకు రుణాలు చెల్లిస్తూ ఉండాలని నానీ సూచించారు. పేదలకు న్యాయం చేయాలని, వారికి ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా అంశాల వారీగా రుణభారాలు తగ్గించాలన్నదే జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ఈ అంశాన్ని తిరిగి ప్రభుత్వం వచ్చాక జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతానని మేనిఫెస్టోలో పెట్టించే అంశంపై పునరాలోచిస్తామన్నారు. కార్యక్రమంలో టిడ్కో గృహాల అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ సంగమ్మ, బసవ అరుణ, సభ్యులు మద్దెల దుర్గ, షేక్ గౌస్, పి.దుర్గ, ఆదినారాయణ, అప్పలనాయుడు పాల్గొన్నారు.



కొడాలి నానీని అభ్యర్థిస్తున్న టిడ్కో గృహాల లబ్ధిదారులు

పెత్తందారులను తరిమికొడదాం

ముదినేపల్లి రూరల్: పేదల సంక్షేమానికి తూట్లు పొడిచే పెత్తందారులను రేపటి ఎన్నికల్లో తరిమికొట్టాలని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) పిలుపునిచ్చారు. మండలంలోని శ్రీహరిపురం, కాకరవాడ, కోమర్రు గ్రామాల్లో ప్రజాఆశీర్వాదయాత్ర పేరుతో వైఎస్సార్ సీపీ తరఫున సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న అధికారంలోకి వచ్చిన 58 నెలల్లో పేదల సంక్షేమానికి నవరత్నాల పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. వీటిని పారదర్శకంగా, పార్టీలకతీతంగా సమర్ధవంతంగా అమలుచేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రచారంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య పాల్గొన్నారు.



శ్రీహరిపురంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

బోనమెత్తిన భక్తజనం

పెనుగంచిప్రోలు: శ్రీతిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ల మహోత్సవం శుక్రవారం భక్తుల బోనాలతో ఘనంగా ముగిసింది. భక్తులు స్థానిక మునేరులో స్నానాలు చేసి పాలు, పొంగళ్లతో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. తొలి బోనం ఆలయ ఈవో కె.రమేష్‌నాయుడు అమ్మవారికి సమర్పించారు. భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలతోపాటు క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. ఉత్సవాల్లో ఐదు రోజుల పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నందిగామ ఏసీపీ రవికిరణ్ ఆధ్వర్యంలో సీఐ జానకిరామ్ పర్యవేక్షణలో ఎస్ఐ పి రాంబాబు బందోబస్తు నిర్వహించారు. తిరునాళ్లలో తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తిరునాళ్ల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దేవస్థాన అధికారులు, గ్రామంలో సర్పంచి వేల్పుల పద్మకుమారి పర్యవేక్షణలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టి భక్తులకు ఇబ్బంది లేకుండా చూశారు.



క్యూలైన్‌లో కిక్కిరిసిన భక్తులు

మద్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

నాగాయలంక: మండలంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న రెండు వేర్వేరు కేసుల్లో ఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి నుంచి ఏడు క్వార్టర్‌ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎస్ఐ ఎం.సుబ్రహ్మణ్యం శుక్రవారం తెలిపారు. నాగాయలంక నుంచి మద్యం బాటిళ్లు తరలిస్తున్న భావదేవరపల్లి వ్యక్తి పరిశె మహాలక్ష్మయ్య, జింకపాలెం గ్రామస్తుడు ఒడుగు వెంకటేశ్వరరావులను అరెస్ట్ చేశామన్నారు. నాగాయలంకలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేస్తుండగా వీరు పట్టుబడ్డారని పేర్కొన్నారు. కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

పెనమలూరులో..

పెనమలూరు: మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పెనమలూరు పోలీసు కథనం మేరకు తాడిగడప శ్రీనివాస నగర్ కాలువ కట్టకు చెందిన సింహాద్రి వెంకటేశ్వరరావు కానూరు వసంతనగర్ వంతెన వద్ద అక్రమంగా మద్యం అమ్ముతున్నాడన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి, అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద 11 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.



ఎస్ఐ సుబ్రహ్మణ్యం అదుపులో నిందితుడు

నందిగాం -దిరిశవల్లి రోడ్డు నిర్మాణం పూర్తి

పెడన: డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ఫండ్స్ రూ.20 లక్షలతో ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు ప్రారంభించిన పెడన మండలంలోని నందిగాం నుంచి దిరిశవల్లికి డొంక రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాలతో నిధులు మంజూరు చేయడంతో జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రమేష్ (రాము)ల కృషితో రోడ్డు పనులు వేగవంతంగా పూర్తయ్యాయి. దిరిశవల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

గుడివాడ టౌన్: ఏసుక్రీస్తు సిలువ మరణాన్ని స్మరించుకుంటూ గుడ్ ఫ్రైడే ఆరాధనలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఏలూరు రోడ్‌లోని కర్మెల్ మౌంట్ చర్చి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవులు నిర్వహిస్తున్న శాంతియాత్రలో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా నానీ మాట్లాడుతూ మానవాళి సంక్షేమం కోసం ఏసుక్రీస్తు తనకు తాను బలియాగం అయ్యారన్నారు.

పామర్రులో..

పామర్రు: ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ పయనించాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. గ్రామంలో ఆర్‌సీఎం చర్చి ఫాదర్ ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడేను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిలువను మోశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ దయ, క్షమ, శాంతి గుణాలను కల్గి ఉండాలన్నారు. ఏసు మార్గం అందరికి అనుసరణీయమన్నారు. సిలువ మార్గం కార్యక్రమంలో పాల్గొన్న క్రీస్తు విశ్వాసులకు ఎమ్మెల్యే సౌజన్యంతో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎమ్మెల్యే బంధువు జీవరత్నం పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: గుడ్ ఫ్రైడే సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో క్రీస్తు సువార్త సిలువ యాత్ర నిర్వహించారు. మేడూరు సీబీసీఎన్‌సీ చర్చి పాస్టర్ రాజారత్నం ఆధ్వర్యంలో మండలంలోని ముత్రాసిపాలెం, దేవరపల్లి, లంకపల్లి, కృష్ణాపురం, పమిడిముక్కల, వీరంకిలాకు, మేడూరు గ్రామాల్లో సిలువ యాత్ర నిర్వహించారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: మండలంలోని కొరగుంటపాలెం ఇమ్మానుయేలు చర్చి పాస్టర్ ఉచ్చుల విజయకుమార్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు జరిగాయి. గురజ, పెదగొన్నూరు, శ్రీహరిపురం, సింగరాయపాలెం, కొత్తపల్లి, చిగురుకోట, పెదపాలపర్రు, పెయ్యేరు గ్రామాల్లోని చర్చిల్లో క్రీస్తును స్మరిస్తూ విశ్వాసులు ప్రార్థనలు చేశారు.

మండవల్లిలో..

మండవల్లి: మండవల్లి ఆర్సీఎం చర్చి నుంచి భైరవపట్నం ఆర్సీఎం చర్చి వరకు గుడ్ ఫ్రైడే సందర్భంగా జరుగుతున్న సిలువ మార్గం యాత్రలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) తనయుడు దూలం వీర శ్యామ్‌ఫణికుమార్ పాల్గొని సిలువను మోశారు. సంఘ కాపరులు, సంఘ పెద్దలు, మెండా సురేష్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, బుంగా రాణి పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: మానవుల పాప విముక్తి కోసం తన ప్రాణాలను సమర్పించిన ఏసు జీవితం యావత్ లోకానికి ఆదర్శనీయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) పేర్కొన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా స్థానిక ఆర్‌సీఎం చర్చి రెవరెండ్ ఫాదర్ గంటా ప్రవీణ్ ఆధ్వర్యంలో సిలువ యాత్ర శుక్రవారం జరిగింది. ఉపవాస శ్రమదినాలు చేస్తున్న వారితో పాటు క్రైస్తవులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. సిలువను ఎమ్మెల్యే డీఎన్నార్ కొద్ది దూరం మోశారు.

శిలువ యాత్రలో ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: ఏసు చూపిన ప్రేమమార్గంలో అందరూ నడుచుకోవాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. స్థానిక ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన శిలువ యాత్రలో పాల్గొని శిలువను మోశారు. కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ గంటా ప్రవీణ్ పాల్గొన్నారు.

మొవ్వ మండలంలో..

పెదపూడి(మొవ్వ): మొవ్వ మండలంలో శుక్రవారం గుడ్ ఫ్రైడేను నిర్వహించారు. మానవాళి కోసం కరుణామయుడైన ఏసు క్రీస్తు చేసిన మహాత్యాగమే గుడ్ ఫ్రైడే అని మొవ్వ ఆర్‌సీఎం చర్చి ఫాదర్ జాకబ్ ప్రసాద్ పేర్కొన్నారు. పెదపూడి బేతేలు ప్రార్థన మందిరంలో ఫాదర్ డాక్టర్ అప్పికట్ల ఇమ్మానియేలు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవులు ఆయా చర్చిల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే నిర్వహించారు. పెదపారుపూడి రక్షణ సైన్యం చర్చిలో ఫాదర్ మేజర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మేజర్ రూతుకుమారి, సంఘ పెద్దలు జోసెఫ్, భూషణకుమార్, గుడపాటి భాస్కరరావు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: గుడ్ ఫ్రైడే వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దేవరపల్లిలో పాస్టర్ రాజారత్నం ఆధ్వర్యంలో శిలువయాత్ర నిర్వహించారు.

కలిదిండిలో..

కలిదిండి: గుడ్ ఫ్రైడేను మండలంలో కలిదిండి, కోరుకొల్లు, ఆరుతెగలపాడు, సానా రుద్రవరం భాస్కరరావుపేట, కొండంగి, మూలలంక తదితర గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పాల్గొని సిలువను మోశారు. భాస్కరరావు పేట ఫాదర్లు టోమి, మాత్స్ మాట్లాడుతూ క్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, సర్పంచ్ మసీముక్కు మారుతి ప్రసన్న, క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు బోడిగడ్డ కిషోర్, యాళ్ల జీవరత్నం, భాస్కరరావు పేట సర్పంచ్ ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.



గుడివాడ ర్యాలీలో క్రైస్తవ సోదరితో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని



పామర్రులో సిలువను మోస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



కైకలూరులో గుడ్ ఫ్రైడే సందర్భంగా సిలువ మోస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



కైకలూరులో సిలువను మోస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ

అల్లా ఆశీస్సులు ఉండాలి

ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: అల్లా ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ దక్కాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా కైకలూరు జామియా మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో శుక్రవారం పాల్గొన్నారు. ముందస్తుగా ప్రతి ఒక్కరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బయటకు వచ్చిన ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. రాష్ట్రంలో అంజాద్ బాషాకు ఉప ముఖ్యమంత్రిగా సీఎం అవకాశం కల్పించారన్నారు. ప్రస్తుత మసీదు వద్ద షాపింగ్ కాంప్లెక్సు నిర్మించే యోచన చేశామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు వీర శ్యామ్ ఫణి కుమార్, ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు అబ్దుల్ హమీద్, షేక్ రఫీ, వైఎస్సార్ సీపీ నాయకులు మహమ్మద్ గాలబ్‌బాబు, అబ్దుల్ మాలిక్, అసాని ఖాన్, ఫిర్దోస్ ఖాన్, ముఫ్తీ, మొహమ్మద్ అక్రమ్, షాబుద్దిన్, రెహ్మాన్, మున్నా మత పెద్దలు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘించిన తెలుగు తమ్ముళ్లు



కోసూరులో ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తున్న తెలుగు తమ్ముళ్లు

కోసూరు(మొవ్వ): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా తెలుగు తమ్ముళ్లు శుక్రవారం అత్యుత్సాహాన్ని పదర్శించారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొవ్వ మండలం కోసూరు గ్రామంలోని గ్రంథాలయం సమీపంలో ఎన్టీ రామారావు విగ్రహానికి అధికారులు వేసిన ముసుగును తొలగించి వేడుకలను నిర్వహించుకున్నారు. పార్టీ జెండా నడుమ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఆ పార్టీ నేతలు, కార్యకర్తలపై చర్యలు చేపట్టాలని పలువురు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

జగనన్న పాలనలోనే అభివృద్ధి

కలిదిండి: సీఎం జగనన్న పాలనలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పెద్ద కోడలు దూలం శ్రీ అనుపమ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారం భాగంగా సానారుద్రవరంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింట ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థిగా దూలం నాగేశ్వరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సున్న రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు